


క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 03-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండలం బర్కత్ పల్లికి చెందిన రాంచంద్రయ్య (45) ఆగస్టు 29న హఠాన్మరణం చెందారు. అతడు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న రైతు బీమాకు అర్హుడు.. రిజిస్టర్ అయ్యి ఉన్నారు. నామినీగా ఉన్న భార్య మంగమ్మ ఉండగా.. రాంచంద్రయ్య మృతి చెందిన విషయాన్ని గ్రామస్థులు అధికారులకు తెలియజేశారు. వ్యవసాయ అధికారులు ఆన్‌లైన్‌లో పొందుపరిచినా రైతుబీమా రెన్యువల్ కాకపోవడం వల్ల స్క్రీనింగ్ చేసే అవకాశం లేదని తెలిపారని కుటుంబికులు అంటున్నారు. ఎంతో భరోసాగా ఉన్న బీమాను కోల్పోయామని చెబుతున్నారు.

వనపర్తి జిల్లా గోపాల్‌పేటకు చెందిన యాదమ్మ భర్త శివుడు గత నెల 28వ తేదీన మృతి చెం దాడు. ఆయన పేరుపై 25 గుంటల భూమి ఉంది. భర్త మరణించిన తర్వాత యాదమ్మ వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్తే.. రైతు బీమా అందించడం సాధ్యం కాదని చెబుతున్నారు. చాలా పేద కుటుంబం కావడంతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారని, ఈ పరిస్థితుల్లో వారిని పోషించుకోవడం కష్టమని యాదమ్మ వాపోతోంది. నా భర్త పేరున రైతు బీమా ద్వారా వచ్చే సహాయం అందించాలని, మానవతా దృక్పథంతో తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతోంది.

**మహబూబ్‌నగర్ (క్రైమ్ మిర్రర్):** కుటుంబంలో రైతు చనిపోతే.. ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో రైతు బీమా పథకాన్ని ప్రారంభించింది. ప్రతీ సంవత్సరం ప్రభుత్వం రెన్యువల్ ప్రీమియం చెల్లిస్తూ వచ్చింది. ప్రతీ ఏటా కొత్త రైతులను కూడా చేర్చు కుంటూ పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ పథకాన్ని కొనసాగించింది. 2026-2027 బడ్జెట్ సందర్భంగా కొత్తగా జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు అం దజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

**మధ్యలో భరోసా లేనట్లే...:**

ఏ బీమా పాలసీ అయినా.. గడువులోపు ప్రీమియం చెల్లించి రెన్యువల్ చేసుకుంటేనే ప్రీమియందారు మరణిస్తే ఆ బీమా సొమ్ము నామినీలకు అందుతుంది. ఆలస్యమైతే ఫైన్ ద్వారా తీసుకుంటారు.. కానీ ఆ మధ్యలో చనిపోతే మాత్రం సొమ్ము రాదు. ఇప్పుడు రైతుభరోసా పరిస్థితి అలాగే ఉంది. కొత్త బీమా పథకం ప్రారంభించక ముందే పాత బీమా పథకాన్ని నిలిపివేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోసారి ఆరు నెలలకు రెన్యువ ల్ చేసి.. ఇది అమల్లో ఉండగానే కొత్త బీమా పథకాన్ని ప్రారంభిస్తే బాగుండేదని రైతులు అభిప్రాయ పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు బీమా పథకం కింద దాదాపు 42.16 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరందరూ ఇప్పుడు బీమా పొందే అవకాశం కోల్పోయారు. ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 1.97లక్షల మంది లబ్ధిదారులు అదనంగా చేరారు. ఒకవేళ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమల్లోకి వస్తే 1.15కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అంటే దాదాపు రైతు బీమా కంటే రెండు రెట్లు ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరేది.

మిగతా 2లో

## బాపు బాటలో జర్నలిస్టులు... మునుగోడులో మహాత్ముడికి వినతి

- జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల డిమాండ్
- మునుగోడులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన
- నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి
- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి



3లో

## తమ్మర గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**కోదాడ అక్టోబర్ 02 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలోని తమరబండపాలెంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడో వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను చూపిన మహనీయుడని అన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత, సామాజిక బాధ్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. కౌన్సిలర్ వంగూరి గోపి మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



# మునుగోడులో గాంధీకి ఘన నివాళులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు.గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీ విగ్రహానికి ఎంపిడిఓ వెంకటేశ్వర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు,కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి వార్డు సభ్యులు,సిబ్బందితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వాసవి క్లబ్ మునుగోడు ఆధ్వర్యములో పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈరమళ్ళ ప్రసాద్ తండ్రి ఈరమల్ల స్వరాజ్యం జ్ఞాపకార్ధంగా గ్రామపంచాయతీ 30 మంది పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర సరుకులు ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పల్లెర్ల శ్రీకాంత్ పాల్గొని క్లబ్ సభ్యులతో కలిసి అందజేశారు.,సెక్రటరీ పామనగండ్ల నవీన్ కుమార్, ట్రెజరర్ నీల వెంకన్న, గౌరవ అధ్యక్షులు ఎడవల్లి సురేష్ కుమార్, గార్లపాటి శ్రీను,సోమవరపు సుదర్శన్, తడకమళ్ళ బిక్షం, తాడిశెట్టి వేణు,



తడకమళ్ళ చిన్నస్వామి, నేలటి శంకరయ్య, దేడిశెట్టి నరసింహ, నీలా సాయి ధీరజ్, నీలా నరేష్ ,వార్డు సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కోదాడ అక్టోబర్ 02 క్రైమ్ మిర్రర్ :** కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటి పులి వెంకటేష్ బషీర్ భాయ్ కందుల కోటేశ్వరరావు ఎస్ కే షఫీ కోటిరెడ్డి పాశం సీను వంగూరి గోపి రామినేని శ్రీనివాసరావు నంబూరి సూర్యం కాంపాటి శ్రీనివాస్ గర్నె శ్రీధర్ దండా వీరభద్రం బైజాన్ బాగ్దాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ అజీం యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ లిక్కి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల హక్కుల సాధన కోసమే మా లక్ష్యం

**నాంపల్లి మండల వాసి ముదిగొండ మురళీకృష్ణ ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** హనుమకొండ నగరంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల సందర్భంగా నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి చెందిన ముదిగొండ మురళీకృష్ణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయారు. మురళి కృష్ణ పాఠశాల స్థాయి నుంచి మండల కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు, అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి నేడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందని మండల, జిల్లా విద్యార్థి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మురళీకృష్ణ మాట్లాడుతూ నాంపల్లి మండలం, నల్లగొండ జిల్లా విద్యార్థుల సహకారంతో, ప్రోత్సాహంతో ఎక్కడ కూడా రాజీ పడకుండా విద్యార్థుల హక్కుల కోసం పనిచేస్తూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అవకాశం రావడం జరిగిందని, విద్యార్థుల కోసం, వారి హక్కుల కోసం మరిన్ని ఉద్యమాలు చేస్తానని, ఎన్నికకు సహకరించిన, జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ అహింస, సత్యాగ్రహం, సత్యం అనే మార్గాలను ఆయుధాలుగా చేసుకుని భారతదేశ స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపించిన మహనీయుడని అన్నారు. దేశ ప్రజలందరినీ ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, గ్రామ స్వరాజ్యంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ఉప సర్పంచ్ ముక్కర్ల కవితా స్వామి యాదవ్, పంచాయతీ కార్యదర్శి కొర్ర నరేష్, వార్డు సభ్యులు సుర్వి వినోద్ కుమార్ గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, గ్రామ పెద్దలు సుర్వి తిరుపతయ్య గౌడ్, సుర్వి కృష్ణ గౌడ్, సుర్వి జంగయ్య గౌడ్, సుర్వి వెంకటయ్య గౌడ్, గుండు జంగయ్య గౌడ్, మహిళా సంఘం నాయకురాలు సుర్వి పారిజాత, ఆశా వర్కర్ సుర్వి లావణ్య, అంగన్వాడీ టీచర్లు సుర్వి ప్రేమలత, గుత్త రమణమ్మ,పంచాయతీ సిబ్బంది ఏర్పుల నగేష్, ఏర్పుల గాలయ్య, ముక్కర్ల బిక్షపతితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పడకల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్ రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరచుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, ప్రజాసేవ కోసం ప్రజలు, నాయకులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో వి.బి.జి. రామ్‌జీ, జల జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై గ్రామసభ నిర్వహించారు. ఆయా పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన పలు విషయాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాఘువేందర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీమా భరోసా ఎట్లా..?

రైతుబీమా పూర్తి వ్యక్తిగత బీమా పథకం కాగా.. పంటలకు నష్టం జరిగితే అమలు చే సే పంటల బీమా పథకం కూడా ఏళ్లుగా రాష్ట్రంలో అమలు కావడం లేదు. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో రైతులే నష్టాన్ని భరించా ల్సి వస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 -2020 నుంచి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం (పీఎంఎఫ్‌బీవై) అమలును నిలిపివేసింది. ఆ తర్వాత నాలుగేళ్ల అమలు చేయలేదు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించింది. కానీ 2024, 2025, 2026 సంవత్సరాల్లో అమలు చేయలేదు. గతేడాది అ?ధిక వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం కూడా అందలేదు. ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా లేకపోవడంతో పంటలు వేసిన రైతులు వాటిని కాపాడుకోలేక మధ్యలోనే దున్నివేస్తున్నారు. పలు చోట్ల పంటలు ఎండిపోయాయి. సెప్టెంబర్‌లో కూడా వర్షాలు కురవలేదు. దీనివల్ల దిగుబడి కూడా పడిపోయే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 40 శాతం పంటలు ఎండిపోయాయని ఒక అంచనా ఉండగా.. ఎలాగోలా చేతికి వచ్చిన పంటల్లో సైతం దిగుబడి గణ నీయంగా తగ్గిపోయింది. ఎకరాకు 12 నుంచి 14 క్వింటాళ్లు దిగుబడి రావాల్సిన పత్తి.. కనీసం 2 నుంచి 4 క్వింటాళ్లు కూడా రాదని రైతులు చెబుతున్నారు. ఈ సమయంలో పంటల బీమా పథకం ఉంటే కొంత సాంత్వన ఉండేదనే అభిప్రా యం రైతుల్లో ఉంది. దీంతో రైతులు అటు వ్యక్తిగత బీమాకు, ఇటు పంటల బీమాకు దూరమైన పరిస్థితులు నెలకొన్నాయి.



# పర్వేదలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్**

**శంకర్ పల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పర్వేద గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని, ఆయన ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, సామాజిక ఐక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం సమష్టిగా పనిచేస్తుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వేద గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ బాటలోనే గ్రామ స్వరాజ్య సాధన

**సత్యం, అహింసను ఆచరిస్తూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గుప్తా, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం కడ్తాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తా, కౌన్సిలర్ పాపిశెట్టి రాము తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, స్వచ్ఛత అనే సూత్రాలతో దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీజీ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటడంతో పాటు ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కపతి, ఉపసర్పంచ్ యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాపు బాటలో జర్నలిస్టులు...మునుగోడులో మహాత్ముడికి వినతి

**జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల డిమాండ్**

**మునుగోడులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన**

**నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి**

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి**



**మునుగోడు క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 2 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ, పాత్రికేయుల న్యాయమైన హక్కుల సాధనకై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పిలుపు మేరకు శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కుంభం ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముడుపు శ్యాంసుందర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు కీలక డిమాండ్లను విన్నవించారు.

**నూతన మీడియా కమిషన్**

జర్నలిస్టుల సంక్షేమం, పని పరిస్థితుల అధ్యయనం కోసం తక్షణమే నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.

**జర్నలిస్టుల రక్షణ చట్టం**

విధులు నిర్వర్తిస్తున్న పాత్రికేయుల భద్రతను నిర్ధారించడానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలి.

**వర్కింగ్ జర్నలిస్టు చట్టాల పునరుద్ధరణ**

రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టు చట్టాల కింద గతంలో ఉన్న చట్టబద్ధమైన హక్కులను వెంటనే పునరుద్ధరించాలి.

**కొత్త వేతన బోర్డు**

జర్నలిస్టుల ఆర్థిక భద్రత కోసం నూతన వేతన మండలిని ఏర్పాటు చేయాలి.

**ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు నల్గొండ నగరంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు మరియు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

**క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు**

ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలోనే జర్నలిస్టులకు కూడా మెరుగైన ఉచిత/క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కోసం ఆరోగ్య కార్డులు అందించాలి. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతామని, న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జాజుల స్వామి గౌడ్,మండల నాయకులు మార్నేని ప్రభాకర్, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, రెడ్డిమల్ల వెంకట్, పంపాటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీ సిబ్బంది సేవలే గ్రామ అభివృద్ధికి వెన్నెముక

**సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపి ఆర్థిక సహాయం అందించిన పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** పర్వేద గ్రామపంచాయతీలో సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియజేసి, పండుగ సందర్భంగా కొత్త దుస్తులు కొనుగోలు చేసేందుకు సర్పంచ్ సురేందర్ గౌడ్ తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామానికి వెన్నెముక లాంటి వారని, వారు నిత్యం అందిస్తున్న సేవల వల్లే గ్రామంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ప్రజలకు అవసరమైన పంచాయతీ సేవలు సక్రమంగా అందుతున్నాయని అన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది సేవలు అభినందనీయమని కొనియాడారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ సిబ్బంది సమష్టి కృషి ఎంతో కీలకమని సురేందర్ గౌడ్ పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా సిబ్బందిని తన కుటుంబ సభ్యులుగా భావించి వారికి ఆర్థిక సహాయం అందించడం పట్ల పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ చూపుతున్న ఆప్యాయత, ప్రోత్సాహం తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వేద గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ త్యాగం, ఆదర్శాలు, నేటి తరాలకు స్ఫూర్తి

**సుంకిశాల మాజీ సర్పంచ్ భాషిపాక రామన్న**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండలం పరిధిలోని సుంకిశాల గ్రామంలో భారత స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ భాషిపాక రామన్న వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించి దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. వారి త్యాగం, సేవ, ఆదర్శాలు, నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, వారు చూపించిన బాటలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుడిగపాక లక్ష్మయ్య, వాడపల్లి లావణ్య-ఆంజనేయులు, గ్రామ పెద్దలు నేరేడుగొమ్ము సత్యనారాయణ, ఎరుకల వెంకటయ్య, కలకొండ రాజు, బౌర ఎల్లయ్య, కొత్తగొల్ల శ్రీకాంత్, కిరణ్, నాగేష్, నారమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాలతో గ్రామాభివృద్ధికి ముందడుగు

### వెల్దండలో ఘనంగా ప్రత్యేక గ్రామసభ



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని వెల్దండ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధితో పాటు పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా తదితర సమస్యలపై గ్రామసభలో చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ ముదిరాజు, మండల పశువైద్యాధికారిణి వనజ, పంచాయతీ కార్యదర్శి ఎ. గిరి గౌడ్, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి-రంగనాథం, పసునోజు వాణి-పురుషోత్తం, గోసుల కొండల్, గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత-రమేష్, మారేపల్లి మంజుల-శ్రీను, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, రేవల్లి మానస-రాజు, రవీందర్ రెడ్డి, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగరావుపల్లిలో అభివృద్ధి పనులపై విస్తృత చర్చ

### సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా గ్రామసభ



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, నీటి సంరక్షణకు చేపట్టాల్సిన పనులపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వీబీ-జీ రామ్‌జీ, వీజీపీపీ ప్రణాళికలపై చర్చిస్తూ అవసరమైన కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో ఉపాధి పనులను గుర్తించి వీజీపీపీలో చేర్చాలని నిర్ణయించారు. గ్రామంలో ఉపాధి అవకాశాలను పెంచేలా షెల్ఫ్ ఆఫ్ వర్క్సను 200 శాతం సిద్ధం చేయడం వంటి అంశాలపై చర్చించారు. గ్రామంలోని వనరులు, నీటి వనరులు, నివాస ప్రాంతాలు, ప్రజల అవసరాలను గుర్తించేందుకు రూపొందించిన రిసోర్స్ మ్యాప్, సోషల్ మ్యాప్లను గ్రామసభలో వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో వీజీపీపీలో చేర్చాలని నిర్ణయించారు. ఎల్‌నినో నేపథ్యంలో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోర్‌వెల్ రీచార్జ్, చెరువుల పూడికతీత వంటి పనులను చేపట్టడంపై చర్చించారు. సంబంధిత శాఖల సమన్వయంతో అభివృద్ధి, ఉపాధి పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని గ్రామసభలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి, శివలింగం, లక్ష్మీదేవి, భాగ్య, రమ్య-ప్రమోద్, శ్రీజ-రాజేష్, సీసీ దీప, ఆశా వర్కర్ పద్మ, ఎఫ్ఏ రాములు, వీఓఏలు సాత్విక, మమత, రబ్బానీ, గ్రామ నాయకులు, పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిపై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

### మౌలిక వసతులు, వైద్య పరికరాల సమస్యలపై అధికారులతో సమీక్ష

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శివరాం అధ్యక్షతన శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రసూతి వార్డు, డయాలసిస్ కేంద్రం, జనరల్ వార్డులు, ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించారు. రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. శివరాం ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది కొరత తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, హెచ్‌డీఎస్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అహింసా మార్గమే ఆయుధం.. గాంధీజీకి ఘన నివాళి

### లింగరావుపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూత్కూరి వెంకట రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చెందిన విద్యార్థిని గొల్లగూడం గ్రామానికి చెందినా నారముల గంగోత్రి తండ్రి వెంకటయ్య హైదరాబాదులోని హయత్ నగర్ శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో బై పి సి నుండి నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించడం తో పాటు నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందడం జరిగింది దానికి గాను శ్రీ వశిష్ట కళాశాల చైర్మన్ లింగమనేని ప్రమీల విద్యార్థిని అభినందించడం జరిగింది ఈ సందర్భంగా జిఎమ్ వంశీ , డీన్ శ్రీనివాస్ మరియు ఏజీఎం విజయ్ ప్రకాశ్ చండూరు పట్టణానికి విచ్చేసి కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ ఆధ్వర్యంలో గంగోత్రి కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన గంగోత్రి మెడికల్ సీటు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని మా పాఠశాలకు చెందిన విద్యార్థినిని సీటు పొందే విధంగా కృషిచేసిన శ్రీ వశిష్ట కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని గంగోత్రి మాట్లాడుతూ కళాశాలలో మంచి వాతావరణంతో కూడిన పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రాం ఉండటం వల్ల ఈ విజయం సాధ్యం అయిందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహబూబు చండూరు మార్కెటింగ్ ఇంచార్జ్ పేర్ల గణేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..



**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు అకుల లక్ష్మణ్ ముదిరాజ్, మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు జాజెరావు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, రమణారెడ్డి, రెడ్డమ్మ, శివకృష్ణ, సోను కుమార్ యాదవ్, శ్రీధర్, రాము, చిన్న, భవాని శంకర్, నాగులన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన చూపిన ఆదర్శాలు, స్వచ్ఛత, సేవాభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వాటిని అనుసరిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## చండూరు మున్సిపాలిటీలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**చండూరు,క్రైమ్ మిర్రర్:**జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చండూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చండూరు పురపాలక సంఘం కార్యాలయం నందు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింసా మార్గాలను అనుసరించి దేశ ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. గాంధీజీ చూపిన మార్గం నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారుఅలాగే గాంధీజీ స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, "స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత" అనే భావనతో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారిచంద్రశేఖర్, శ్రీమతి సామ సుజాతయాదవ రెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాస్, శ్రీమతి కోడి సుష్మ వెంకన్న, శ్రీ కటకం రమేష్ , కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, శ్రీమతి కల్లెట్ల చంద్రకళమారయ్య, శ్రీమతి షేక్ సలీమా షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ ఏ. సాయిభారద్వాజ్, జూనియర్ అసిస్టెంట్, ఎ. జగన్, వార్డ్ ఆఫీసర్ జి. శ్రీరాములు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# అంగన్వాడి చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు 'తొలిముద్ద' దోహదం

**కల్వకుర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తొలిముద్ద' కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్‌ఓ పాండుతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు అంగన్వాడీ చిన్నారులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లను అందించారు. చిన్నారులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.... చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పోషకాహార కార్యక్రమాలు ప్రతి అర్హుడైన చిన్నారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం కార్యక్రమాలను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ సందర్భంగా తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.... పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే కేంద్రాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.... 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించే ఆహారం నాణ్యత, పరిమాణం, మెనూ అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీ ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషక స్థాయిని గుర్తిస్తూ అవసరమైన సేవలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులకు ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ ల్లో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**చండూరులో టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో ర్యాలీ, గాంధీ విగ్రహానికి వినతిపత్రం**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** టీయూడబ్ల్యూజే--ఐజేయూ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం శుక్రవారం చండూరులో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకున్న జర్నలిస్టులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం, జర్నలిస్టులు మరియు మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావడం, వర్కింగ్ జర్నలిస్టులకు చట్టబద్ధమైన రక్షణలను పునరుద్ధరించడం, మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయడం వంటి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, చండూరు టీయూడబ్ల్యూజే--ఐజేయూ మండల అధ్యక్షుడు కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, కోశాధికారి నారబత్తుల రవీంద్ర చారి, నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎరుకల వంశీ తదితరులతో పాటు నల్ల స్వామి, మాదగోని శ్రీనివాస్, గంట శ్రీను, మాదగోని ఆంజనేయులు, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్, జక్కలి నాగరాజు, సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి, అబ్బరబోయిన రవి తదితర పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా చండూరులో మాంసం దుకాణాల తనిఖీ



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పురపాలక సంఘం పరిధిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం చికెన్, మటన్ మరియు చేపల విక్రయ దుకాణాలను మూసివేయాలని ముందస్తుగా నోటీసులు జారీ చేసి, సంబంధిత వ్యాపారులకు సూచనలు చేయడం జరిగింది. అయినప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి దుకాణాలు తెరిచి విక్రయాలు నిర్వహించినట్లు పురపాలక సిబ్బంది తనిఖీలలో గుర్తించడం జరిగింది. ఈ మేరకు నిబంధనలు ఉల్లంఘించిన సంబంధిత చికెన్, మటన్ దుకాణాలపై రూ.2,500/- జరిమానా విధించడం జరిగింది. తనిఖిలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, సానిటరీ జవాన్ ఇరిగి సుధాకర్, బిల్ కలెక్టర్స్ జి. మహేష్, ఆర్. అనిత,జి. రమేష్ పాల్గొన్నారు.

## నిజాయితీకి మారుపేరు లాల్ బహదూర్ శాస్త్రి

### జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** నిజాయితీకి మారుపేరుగా నిలిచిన భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి వంటి గొప్ప దేశభక్తులు నేటి సమాజానికి ఎంతో అవసరమని శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, భాజపా ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ అన్నారు. అక్టోబర్ 2న లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ సాధారణ జీవితం గడిపిన లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని అన్నారు. "జై జవాన్.. జై కిసాన్" అనే నినాదంతో సైనికులు, రైతుల సేవలను దేశ ప్రజలకు గుర్తు చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ లాల్ బహదూర్ శాస్త్రి జీవితం, త్యాగం, నిజాయితీ నుంచి స్ఫూర్తి పొందాలని నరేష్ కుమార్ సూచించారు. ప్రజాసేవలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రజలకు ఆయన జీవితం, సేవలు, దేశభక్తి గురించి విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. యువతకు శాస్త్రి ఆశయాలను పరిచయం చేయడం ద్వారా నిజాయితీ, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను మరింతగా పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వి. వేణేంద్ర చారి, నారాయణరెడ్డి, దీపక్, వెంకట చారి, రాఘవేందర్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ





**రూ. 50 లక్షలతో అంబేద్కర్ కాంస్య విగ్రహం**

**పాలమూరు చౌరస్తాలో భూమి పూజ**

**పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీజీ చేసిన పోరాటాన్ని, ఆయన అనుసరించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో పయనిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి- లక్ష్మీ దంపతులను ఆదర్శంగా తీసుకొని సేవ చేస్తున్న కోడి శ్రీనివాసులు- అరుణ దంపతులు

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 33వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాక వారి ముఖంలో చిరునవ్వు చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కటకం రమేష్ లు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, లక్ష్మీ దంపతులను ఆదర్శంగా తీసుకొని చండూరులో డాక్టర్ కోడి శ్రీనివాసులు-అరుణ దంపతులు గాంధీజీ ఫౌండేషన్ ప్రారంభించి 33 నెలలుగా సుమారు 15 లక్షల రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులు నిరుపేదలకు అందించడం గర్వనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల చంద్రకళ మారయ్య, షరీఫ్, పురోహితులు ప్రవీణ్ శర్మ, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ విజయ్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి,గోపి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి:** శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బలరాం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని వక్తలు



పేర్కొన్నారు. యువత గాంధీజీ జీవిత చరిత్రను తెలుసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి రావు, సోమయ్య, వెంకటేశ్వర్లు, దామోదర్ రావు, వెంకటయ్య, నగేష్, మాలకొండయ్య, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఈరన్న, మహమ్మద్, నాగరాజు, అశోక్, కేదార్, సాయి, సత్యనారాయణ, ప్రేమ్, సాయి చరణ్, బిట్టు, తరుణ్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు





## ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, ఏపీవో నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, గ్రామాల అభివృద్ధితో పాటు పరిశుభ్రత, సామాజిక బాధ్యత, ప్రజాసేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది గాంధీజీకి ఘనంగా నివాళు లర్పించారు.

**గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు, స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ ముందుకు సాగడమే గాంధీజీకి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీజీ జయంతిని పురస్కరించుకుని వీబీ-జీ రామ్‌జీ, జల్ జీవన్ మిషన్ పనులపై రాంపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షత వహించారు. అలాగే మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు దొరిబాయి లాలమ్మ-జంగయ్య, తిక్కల జంగయ్య, చంద్రకళ-సుధాకర్, కాకి రాము, పబ్బ రమేష్, మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రటరీ చిల్కం శేఖర్, మాజీ సర్పంచ్ మనమ్మ-యాదయ్య, మాజీ ఎంపీటీసీ కటికల భీమమ్మ-యాదయ్య, జర్నలిస్టు మీసాల మహేష్, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, తిక్కల మహేష్, నాయకులు షర్ఫుద్దీన్, పాండు రెడ్డి, విజయ్ కుమార్, రొయ్యల మహేష్, బీఎల్ఓ మద్ది కృష్ణారెడ్డి, రొయ్యల రమేష్, హరికృష్ణ, శ్రీను, మల్లేష్, కాకి జగదీష్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో ప్రజాసేవకు పునరంకితం

**తలకొండపల్లిలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు.. ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(తలకొండపల్లి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలను, దేశ అభివృద్ధికి లాల్ బహదూర్ శాస్త్రి అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహనీయులకు ఘనంగా నివాళు లర్పించారు.



## గాంధీ స్ఫూర్తితో ప్రజాస్వామ్య మార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం : డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపించిన అహింస, సత్యం, ప్రజాస్వామ్య మార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

**గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, పిట్టంపల్లి, చిన్నకాపర్తి, వేంబాయి గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దకాపర్తిలో సర్పంచ్ కాటం వెంకటేశం, పిట్టంపల్లిలో సర్పంచ్ అందే అండాలు రాములు, చిన్నకాపర్తిలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, వేంబాయిలో సర్పంచ్ గునుగంటి అలివేలు వెంకన్న గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి గ్రామం పరిశుభ్రత, స్వావలంబన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, అదే మహాత్ముని ఆశయాలకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ సెక్రటరీలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆయా గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# కల్వకుర్తి వృద్ధాశ్రమంలో ఘనంగా గాంధీ జయంతి

**వృద్ధులకు పండ్లు, దుస్తుల పంపిణీ**

**గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు: పెరుమాళ్ల వెంకటయ్య**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పీబీఎస్ అధ్యక్షులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ల వెంకటయ్య అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ల వెంకటయ్య, కో-ఆర్డినేటర్ బి. పద్మ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెరుమాళ్ల వెంకటయ్య మాట్లాడుతూ.. వృద్ధుల పట్ల ఆప్యాయత, గౌరవం చూపుతూ వారి అవసరాలను గుర్తించి సేవలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, మానవతా విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సేవలు అందిస్తూ, వారికి ఆత్మీయత, భరోసా కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వృద్ధులను కుటుంబ సభ్యులుగా భావించి వారికి అవసరమైన ఆహారం, వసతి, వైద్య సహాయం, దుస్తులు తదితర సౌకర్యాలను అందిస్తున్నామని చెప్పారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బి. పద్మ, సిబ్బంది, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

# గుడిలో పనికిరాని ఎస్సీలు గుడికి ఎస్సీ భూమిని ఎలా వాడతారు?

- ఎస్సీల భూమి... ఎవరి సొత్తు కాదు! వినియోగిస్తే చట్టబద్ధ సమాధానం చెప్పాలి.
- భూమి హక్కుఎస్సీలది... వినియోగం మాత్రం ఇతరులదా? న్యాయం ఎక్కడ?"
- గుడి పేరుతో ఎస్సీ భూమి వినియోగం ఎందుకు? హక్కుదారులకు సమాధానం చెప్పాలి!"
- పవిత్రమైన దేవాలయం పేరుతోనైనా, హక్కుల భూమిని హక్కుదారుల అనుమతి లేకుండా వాడటం ఎలా?"
- ఎస్సీ భూమిపై ఎవరి పెత్తనం? హక్కుల పరిరక్షణకు అధికారులు స్పందించాలి.
- ఎస్సీ భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వాలి... పత్రాలు బయటపెట్టాలి... నిజం ప్రజలకు తెలియాలి!"





**కోదాడ, అక్టోబర్ 02 ( క్రైమ్ మిర్రర్ ):** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో దళితులకు చెందిన భూమిని యరగాని గాంధీ కుమారుడైన యరగాని రామయ్య భూమిని కబ్జా చేసి ఆ భూమిని నేడు రామాలయానికి ఒక ఎకరం ఆంజనేయ స్వామి గుడికి ఒక ఎకరం ఇస్తానని తెలియడంతో ఎస్సీ కాలనీవాసుల విషయం తెలుసుకొని మాభూమిని కబ్జా చేసి ఎన్నాళ్లు అనుభవించి రేపు ఎప్పటికైనా ఎస్సీలకు భూమికి చెందిన ఆలోచనతోటి దేవాలయం పేరుతో భూమి కట్టబెట్టడం సరైనది కాదని పలువురు ఎస్సీలు పోతున్నారు. శుక్రవారం ఆ భూమి లో దళితుల ధర్నా చేసి ఆ భూమిలోకి ఎవరైనా వస్తే భారీ మూల్యం చెల్లించుకుంటారని ఎస్సీలు వాపోతున్నారు. దళితుల భూమిని దేవాలయానికి ధారా దత్తం చేయడానికి ఆయన ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. మా తాతలు ముత్తాతల నుండి ఈ కాలనీలోనే నివాసం ఉంటున్నాము. ఒక్కొక్క ఇంట్లో నాలుగైదు కుటుంబాల నివాసం ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. కాలనీ వాసులు ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని మా భూమిని దేవాలయ కమిటీ వారు తీసుకోవద్దు ఒకవేళ మా మాటలను బేకాతర్ చేసి తీసుకుంటే ఇప్పటివరకు అన్నదమ్ములుగా కలిసి ఉన్న గ్రామం రెండుగా విచ్ఛిన్నమవుద్దని పలువురు పోతున్నారు. రాను రోజులలో రోడ్డుపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సోమపంగు శ్రీను, సురవరపు వంశీ, పులి పున్నయ్య, పులి తిరపయ్య, పులి బాబు, పులి శేఖర్, సోమపంగు గాంధీ,, గామయ్య, దేవ బిక్షం ప్రసాద్, కనకరత్నం, బిక్షం, ( ఎ ్ వీ ణ ్ , వెంకటి, నాగరాజు, శ్రీకాంత్, సైదులు, వీరబాబు,మహేష్ రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లెలగూడలో గాంధీజీకి ఘన నివాళులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారత స్వాతంత్ర సాధకుడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బడంగ్ పేట్ సర్కిల్ లోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, సురేఖ రమేష్, కర్మన్ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్ యాదగిరి, వెంకటేష్, గోపి యాదవ్, దయానంద్ ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, నాయకులు లక్ష్మణ్, నర్సింహా, ప్రభాకర్, మల్లేష్ యాదవ్, రూప్ కరణ్ మొతే విష్ణు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : యేల్మెటీ అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 62వ డివిజన్ మల్లాపూర్ ఎక్స్ రోడ్డులో సీనియర్ నాయకులు గుండ్ల కొమురయ్య, వరికుప్పల సురేష్ రాజ్ సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి కార్యక్రమం సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రటరీ యేల్మేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను మనం అందరం స్ఫూర్తిగా తీసుకోవాలియని, అహింస, సత్యాగ్రహ మార్గాలలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు గాంధీజీ" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టగల్ల జగన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మదరి శ్రీనివాస్, బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్, నాదర్గుల్ డివిజన్ ప్రెసిడెంట్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, షాహిన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ అహ్మద్ బామ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎంపీటీసీలు గుండోజి వెంకట చారి, ఎర్ర సుదర్శన్, పార్టీ నాయకులు పెత్తుల్ల ఆనంద రెడ్డి, టేకుల శ్రీకాంత్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర సురేందర్, మేకల మాణిక్యం, యువ నాయకులు చింతపట్ల పవన్, చింతకింది భాను, పెద్దేళ్ళగారి సుదర్శన్, కార్యకర్తలు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం అనుసరణీయం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా బడంగ్పేట్ సర్కిల్ ఆఫీస్ వద్ద గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, జీహెచ్ఎంసీ 57వ డివిజన్ నాదర్గుల్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని, సత్యం మరియు శాంతి మార్గంలో ఆయన చూపిన బాటను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక వైస్ చైర్మన్ బంగారు బాబు, నాదర్‌గుల్ 57వ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, 61వ డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డిమహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, పెద్ద యాదవ్ కుమార్ గడ్డం చిన్న బావి సమరసింహారెడ్డి రామిడి చంద్రారెడ్డి భీమిడి చంద్రపాల్ రెడ్డి నవారు మల్లారెడ్డి దిండు శ్రీనివాస్ గౌడ్ కుమార్ గట్టు బాలకృష్ణ, పెత్తుల ఆనందరెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి బాబు యాతం కుమార్ యాదవ్, రామిడి దిలీపురెడ్డి వంశీ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

